

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 01 డిసెంబర్ 2025 పేజీలు 8


# విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదిక

**జాతీయ నూతన విద్యావిధానానికి అనుగుణంగా రూపకల్పన**

**అన్నిరకాల అంశాలతో మిళితమై ఉండనున్న ప్రగతి పత్రం**




**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధిః**
దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఆయా విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందిస్తున్న ప్రోగ్రెస్ కార్డు విధానం మారనుంది. కేవలం మార్కులకే పరిమితమైన ఈ ప్రగతి పత్రంలో ఇక నుంచి అన్నిరకాల అంశాలతో మిళితమై ఉండనుంది. అదే హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు (హెచ్‌పీసీ). జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020లో ప్రతిపాదించిన విద్యా సంస్కరణలలో భాగంగా విద్యార్థుల మూల్యాంకన విధానంలో సమూల మార్పులు చేస్తున్నారు. ఇందుకు 'పరాఖ్' (పర్‌ఫర్‌మెన్స్ అసెస్‌మెంట్ రివ్యూ, అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హెూలిస్టిక్ డెవలప్‌మెంట్) అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో ఇప్పటివరకు కొనసాగుతున్న సమ్మెటీవ్, విద్యార్థుల బట్టీ విధానానికి స్వస్తి పలకనుంది. విద్యార్థుల్లో విశ్లేషణ, విమర్శనాత్మక ఆలోచనలు, భావనాత్మక స్పష్టత వంటి ఉన్నతస్థాయి విద్యా నైపుణ్యాలను పరీక్షించే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 4 వేల పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో ఉండనుంది.

**వ్యక్తిగత వివరాలతో అంచనా..**

పాఠశాలల్లో ఇచ్చే హెచ్‌పీసీ కార్డు విద్యార్థి 360 డిగ్రీల అభివృద్ధిని అంచనా వేస్తుంది. వారి వ్యక్తిగత వివరాలతో పాటు, శారీరక, మానసిక సామర్థ్యాలు, అవగాహన, సున్నితత్వం, పాఠశాలల్లో నిర్వహించే కృత్యాల్లో విద్యార్థి ప్రతిభ, ప్రశ్నలపై సమయస్ఫూర్తి, వాటి వివరణ తదితర వాటిని నిక్షేపించనున్నారు. ఈ విధానంతో ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్, కేంద్రీయ, నవోదయ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మేలు జరగనుంది. తమ పిల్లలకు సంబంధించిన అకడమిక్ అంశాలను తల్లిదండ్రులు నేరుగా చిన్నప్పటి నుంచి అతని ప్రతిభను చూడటానికి అవకాశం ఉంది. హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు త్వరలోనే అన్ని పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**ర్యాలీలకు, మైకులు పెట్టుకొనేందుకు తహసీల్దార్ అనుమతి తప్పనిసరి**

**సర్పంచ్ అభ్యర్థి ఒక వాహనం ఉపయోగించేందుకు అనుమతి**

**జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి, ర్యాలీ లు నిర్వహించడానికి, మైకులు పెట్టుకోవడానికి సంబంధిత మండల తహసీల్దార్ కి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవలిసి ఉంటుంది..అప్పుడు ఆ తహసీల్దార్ స్థానిక ఎస్ హెచ్ ఓ ద్వారా వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూపోలింగ్ పరిసమాప్తం కావడానికి నిర్ణయించిన సమయానికి ముందు 44 గంటల నుండి బహిరంగ సభలను నిర్వహించటం, (మిగతా వార్త 2వ పేజీలో)

## మునగాల ఎన్నికల క్లస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్




**మునగాల, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదివారం మునగాల క్లస్టర్‌ను సందర్శించి, గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు గ్రామపంచాయతీ స్థానికసంస్థల రెండో విడత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోమొత్తం 49ఎన్నికలక్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు, వీటి ద్వారా అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో 181 గ్రామపంచాయతీలు, 1,628 వార్డులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.అభ్యర్థుల నుం డి నామినేషన్ల స్వీకరణ పూర్తిగా రిటర్నింగ్ ఆఫీసర్లు సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా జరుగుతుందని, నామినేషన్ ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలు, ప్రోటోకాల్‌కు అనుగుణంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలను ఫ్రీ, ఫేర్ ట్రాన్స్‌పరెంట్ విధానంలో నిర్వహించడమేలక్ష్యమని కలెక్టర్‌స్పష్టంచేశారు.కలెక్టర్‌తో పాటు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, క్లస్టర్ రిటర్నింగ్ అధికారి శోభ బాయి, ఎంపీఓ నరేష్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మరియు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సహకరించాలి

**పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి**

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**
రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని అన్నారు. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రంపల్లి, సుంకనేపల్లి,ఏపూరు గ్రామాల ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉన్నందున ఎవరైనా ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామల్లో డబ్బు, మద్యం బహుమతులు పంపిణీ సరఫరా చేయకూడదని ప్రజలు కూడా ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పటిష్ట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ప్రలోబాలకు గురి చేసిన డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌ను తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ నాగరాజు,చిట్యాల ఎస్ఐ మధుబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని పులిగిల్ల రెడ్ల రేపాక లోతుకుంట గ్రామాలలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లను పకడ్బందీ నిర్వహించినందుకు అధికారులను అభినందించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద జనాలు గుంపులుగా లేకుండా చూడాలని నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు బలపరిచే ఇద్దరు వ్యక్తులు మాత్రమే నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు అలాగే ఎన్నికల ప్రక్రియలో ఏర్పడే ప్రతికూల పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు గాని వార్డు మెంబర్ అభ్యర్థులు గాని తమ సొంత జీరో బ్యాంకు ఖాతా ఓపెన్ చేసుకొని ఎన్నికలకు సంబంధించిన అన్ని ఖర్చులు ఈ అకౌంట్ నుండే మాత్రమే చేయాలని అన్నారు ఒకవేళ బ్యాంక్ మేనేజర్ నిరాకరించిన సందర్భంలో ఎల్ డి ఎం నెంబర్ 8333979578 యాదాద్రి భువనగిరి కి



సమస్యను వివరించవచ్చున్నారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దశరథ ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు

# సర్పంచ్ స్థానాలకు 11, వార్డులకు 8 నామినేషన్ దాఖలు

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలోభాగంగా ఆదివారం మాడ్గులపల్లి మండలంలోని 28గ్రామపంచా యతీలకు గాను 8 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసి సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించారు. మొదటి రోజు 8 గ్రామపంచాయతీ లకు గాను 11 మంది అభ్యర్థులు సర్పంచులు గా తమ నామి నేషన్ దాఖలు చేయగా, వార్డు సభ్యులుగా ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని చెరువుపల్లి సర్పంచ్ స్థానానికి 1, గజలాపురం 1, గండ్రవానిగూడెం 1, ఇస్క బావి గూడెం 2, కొత్తగూడెం 2, మాచనపల్లి 1, మాడ్గులపల్లి 1, పూసలపాడు 1 , చొప్పున నామినేషన్ లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలి పారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భం గా గ్రామాలలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**వేములపల్లి మండలంలో..**

మిర్యాలగూడ నియోజవర్గ పరిధిలోని వేములపల్లి మండలంలోని 12 గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంతో రెండో విడత నామినేషన్ల పర్వం మొదటి రోజు ఆదివారం మందకొడిగా సాగింది. ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలోఏర్పాటుచేసిన నామినేషన్స్వీకరణ కేంద్రంలో ఆమనగల్లు,రావులపెంట లక్ష్మీదేవిగూడెం, కామేపల్లి గ్రామాలలో ఆమనగల్లు కు స్వతంత్ర అభ్యర్థిగా 1 నామినేషన్ దాఖలయింది. కామేపల్లి గ్రామం నుంచి 1నామినేషన్ దాఖల్ అయింది. ఆమనగల్లు క్లస్టర్ లో మొత్తం 2 నామినేషన్ లు దఖాల య్యాయి.వేములపల్లి క్లస్టర్ గ్రామపంచాయతీ లో వేములపల్లి గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో శెట్టిపాలెం గ్రామ పంచాయతీ భవనంలో 1 నామినేషన్, వేములపల్లి 1 నామినేషన్ దకాల యింది. మొత్తం వేములపల్లి గ్రామపంచాయతీ భవనంలో 2 నామినేషన్లు దకాల య్యాయి. మొల్కపట్నం గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఒక్క నామినేషన్ కూడా దకాల్ కాలేదు. ఇదిలా ఉండగా నామినేషన్ కేంద్రాలలో అధికారులు సందర్శించి నామినేషన్ విధానాన్ని పరిశీలించారు.నామినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. నామినేషన్ పత్రాలు దకాలు చేసే సమయంలో అభ్యర్థులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులు సంప్రదించవచ్చని తెలిపారు.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఊరేగింపులు చేయడం నిషిద్ధం అని అన్నారు.అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు అలాగే రోడ్ షో ల వద్ద లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలన్నారు.ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే పోలీస్ అధికారులు లౌడ్ స్పీకర్ లను జప్తు చేయడానికి అధికారం కలిగి ఉంటారని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారానికి వాహనాల వినియోగం సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీ పరిధిలో తమ ప్రచారానికి ఒక వాహనాన్ని ఉపయోగించడానికి అనుమతి ఇస్తారని తెలిపారు.అట్టి అభ్యర్థులు ప్రచారానికి వినియోగించేందుకు ప్రతిపాదించిన వాహనాల వివరాలను సంబంధిత తహాసిల్దార్లకు ముందుగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. వార్డు సభ్యుని పదవికి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం ఎలాంటి వాహనాన్ని ఉపయోగించకూడదు అని వివరించారు.పోలింగ్ రోజున వాహనాల వినియోగ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు ఒక వాహనాన్ని ఉపయోగించేందుకు మాత్రమే అనుమతిస్తారు అని తెలిపారు.పోలింగ్ రోజున ఇతర వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు అని అన్నారు.వార్డు విస్తీర్ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి వార్డు మెంబర్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు వాహన అనుమతి ఉండదు అని చెప్పారు.వాహన అనుమతులు సంబంధిత తహసిల్దార్లు నిర్ణిత నమూనాలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు మాత్రమే వాహన పర్మిట్లను జారీ చేస్తారు అని తెలిపారు.వాహన పర్మిట్ అసలు ప్రతి వాహనం ముందు వైపు అద్దంపై అభ్యర్థులు అతికించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు

## పైప్ లైన్ మరమ్మత్తు చేయించిన కౌన్సిలర్



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**పట్టణ కేంద్రంలోని 8వ వార్డు రామ్ నగర్ సీతానగర్ జంఖన్న గూడెం ఖాజామహల్ పైపులైను పగిలిపోయి గత మూడు రోజులుగా మంచినీరు రాక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీవాసులు సమస్యను మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి కి తెలపడంతో వెంటనే ఆయన స్పందించి పగిలిన పైపులైను రిపేర్ చేయించి ప్రజలకు మంచినీరు అందించారు దీనికి వార్డు ప్రజలు ఆయనకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏ సబితా గోపాల్ వాటర్ మెన్ పైప్ లైన్ మెకానికులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం లో అభివృద్ధి చేసి చూపిస్తా -అమరబోయిన మట్టయ్య



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సిపిఎం మద్దతుతో అమరబోయిన మట్టయ్య నామినేషన్ వేశాను, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన మట్టయ్య మాట్లాడుతూ యువకునిగా గ్రామ అభివృద్ధికి తోడ్పడునందిస్తానని ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని కోరారు కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య మాట్లాడుతూ సిపిఎం మద్దతు తో పోటీ చేస్తున్న అమరబోయిన మట్టయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే సిపిఎం పార్టీ పూర్తి మద్దతిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సురేపల్లి రమేష్ ఉపాధ్యక్షులు సారెడ్డి నారాయణరెడ్డి అంబటి లింగారెడ్డి సిపిఎం నాయకులు చందా నరసింహారావు పచ్చిపాల శ్రీను మట్టారెడ్డి సిపిఎం గ్రామ కార్యదర్శి వి అంజయ్య బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చెవిరాల సీతారామయ్య షేక్ అలీం షేక్ నజీర్ సురేపల్లి వెంకటయ్య మేడం కృష్ణ పచ్చిపాల నాగరాజు బాలకృష్ణ నారాయణ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత నాగేశ్వరరావుకు సన్మానం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ఇటీవల పత్రికా రంగంలో చేసిన సేవలకు గాను జాతీయ అవార్డుపొందినమిర్యాలగూడకు చెందిన పుట్ల నాగేశ్వర్ రావ్ కు, జనమైత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ గా నాగేశ్వర్ రావు పత్రిక రంగంలో ప్రవేశించి జాతీయ స్థాయి అవార్డ్ స్వీకరించే స్థాయికి ఎదిగడం హర్షించదగిందన్నారు.నాగేశ్వర్ రావు భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి ఎదిగి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమములో, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మలోతు దశరథ్ నాయక్ , బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, , పోగుల సందీప్, అమిర్ అలీ, బి. కృష్ణ ,గౌరు శ్రీనివాస్ ,సోహైల్, రఫీ , షాహీర్ మరియు జనమైత్రీ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయునికి గ్రామస్తులు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ఆవనూరి బిక్షమయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 29 సంవత్సరాల పాటు సేవలందించి ఆదివారం పదవివిరమణ పొందారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన స్వగృహనికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి, ఎంతో మందిని విద్యావంతులనుగా తీర్చిదిద్దినా ఆయన శేష జీవితం నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# మతతత్వ పార్టీలను ఓడించాలి

**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** ప్రజా పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని,గ్రామ పంచాయతీ ఎన్నికలలో మతతత్వ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎనిమిది గంటల పని దినపు హక్కును ఒక్క కలం పోటుతో నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక పార్టీ బిజెపి అన్నారు. అందుకే ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు



కందుకూరి కొండయ్య, నాయకులు జానీ బేగం, చాగంటి నరసక్క, దాసరి లక్ష్మి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్వేషపూరిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు. చండూర్ సీఐ ఆదిరెడ్డి




**కనగల్ మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కనగల్ గ్రామపంచాయతీ కార్యాలయం ను ఆదివారం చండూరు సిఐ ఆదిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా విద్వేషపూరిత పోస్టులను చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఎన్నికలు నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకొని గ్రామపంచాయతీలు అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలన్నారు. ఆయన వెంట కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి, సిబ్బంది వెంకటయ్య, అనంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరబాబు ఉన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణం లోని తులచ్చుమ్మ కుంట లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం, అభిషేకం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకేతావత్ బిల్యా నాయక్, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్లుగూరి వల్లపు రెడ్డ, పులిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి అనుచరులు సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎల్లమ్మగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున బీసీ సామాజికవర్గానికి చెందిన మామిడి నాగలక్ష్మి, భర్త యాదగిరి యాదవ్ సిద్ధం అయ్యారు కోమటిరెడ్డి అనుచరులు అయిన బోల్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డి మా మీదే నామినేషన్ వేస్తావా అంటూ యాదగిరిని కిడ్నాప్ చేసి కత్తితో దాడి చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టారని బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. స్థానిక నేరేడుచర్ల పట్టణ కేంద్రం నందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బొమ్మని దగ్ధం చేసి మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుచరులుని వెంటనే అరెస్ట్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ జీలకర్ర రామస్వామి పిల్లలమర్రి పుల్లారావు నామ రవి ఆనంద్ పాల్గొన్నరు.

## ఇంటింటి ప్రచారం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరుపోతుల భరత్ గౌడ్ నార్కట్ పల్లి మండల కేంద్రంలోని పదో వార్డులో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.

## చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** మండల కేంద్రం నుండి కొరటికల్ వెళ్లే దారిలో బిక్కేరు వాగు ఒడ్డున పూరిగుడిసెలపై నుండి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైర్లకు టీవీ కేబుల్ వైర్లను కొండి సహాయంతో తగిలించిన వైనం విద్యుత్ అధికారులు తక్షణమే తొలగించాని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్న రైతులు తక్షణమే విద్యుత్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండలంలోని పెంచికల్దిన్నె గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీరిజర్వేషన్ అయినందున సర్పంచిగా పోటీచేసేఅవకాశం తనకు ఇవ్వాలని ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండలఅధ్యక్షుడు భార్గవ్ సైదులు మంత్రిఉత్తంకుమార్ రెడ్డిని ఆయన కోరారు. ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పదిసంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించానని అన్నారు. గ్రామంలో సుమారు 200 కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లు, రేషన్ కార్డులు,అర్హులైన వారికి పెన్షన్లు,ప్రజల అనారోగ్య రీత్యా హాస్పిటల్ ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసి మంజూరు చేయించినట్లు తెలిపారు.

## కోట నరేష్ నేత నామినేషన్ దాఖలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కోట నరేష్ నేత శనివారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీర్వదించి వారి మెజార్టీతో గెలిపించాలన్నారు.

## ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి



మునుగోడు,మేజర్ న్యూస్: ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి సిబ్బందికి సూచించారు. ఆదివారం మండలంలోని చీకటి మామిడి, కొంపల్లి నామినేషన్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు.నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి గందరగోళం లేకుండా అధికారుల సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధానాల్లో పారదర్శకత, శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆమె వెంట మునుగోడు ఎంపిడిఓ గంగుల యుగంధర్ కార్యదర్శులు స్వామి,మమతలు ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థులు డబ్బు ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దు

**నేరేడుచర్ల,మేజర్ న్యూస్ :**



సర్పంచ్ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని మాజీ సర్పంచుల సంఘం జిల్లా నాయకుడు మాజీ సర్పంచి సుంకర క్రాంతి కుమార్ హితవు పలికారు.జనం బాధలు తెలిసి జనంలో ఒకడిగా ఉంటూ సాధ్యమైనంత మేర ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధిని కాంక్షించే వారి సలహా,సూచనలతో ముందుకు వెళ్లాలని కోరారు. ఇప్పటికీ రాష్ట్రస్థాయిలో ఎంతోమంది సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఆస్తుల అమ్ముకొని వీధిన పడిన పరిస్థితులను గమనించాలన్నారు.

## సుంకిశాల సర్పంచ్‌గా గెలిపించాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా సేవచేసేందుకు మరొకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని చెరుకు లక్ష్మి శివయ్య గౌడు అన్నారు. మీకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నెరవేరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని పార్టీలకు అతీతంగా నాకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి

## మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకులరాలు బడుగు అరుణ, యస్.టి.యఫ్.ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు దేవిరెడ్డి లింగారెడ్డి,టియస్ యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు చొల్లేటి యోగేంద్రనాథ్ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇటీవల కార్మికులకు చట్టం చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ విద్యా విధానం 2020 అమలు ద్వారా విద్యా రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని, మతపరమైన విభజన,విద్యార్థులలో కలిగించే అంశాలు అందులో ఉన్నాయని, దేశంలో మొత్తం పేరిట మూటత్వం పెరిగిపోతున్నద ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మతపరమైన మాలలు వేస్తూ బడికి పంపించటం సరికాదన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఇటువంటి పద్ధతులు అమలు కావటం లేదని,దీని ద్వారా ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయలేక విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టలేకపోతున్నారని,అందరికీ ఒకే విద్య అందాలని,సమానమైన నాణ్యమైన ఉచిత విద్య అందినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం విద్యకు బడ్జెట్లో నిధులు పెంచకుండా ఇది ఎలా సాధ్యమైతుందన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలు లేకుండా బడిని నడపలేమని,తరగతికో గది తరగతికో టీచర్ ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని, ప్రతినెల700 కోట్లు కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి కేవలం రెండు నెలలు మాత్రమే కేటాయించిందని,పెన్షనర్లకు రావలసిన బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పిఆర్సి నివేదిక తెప్పించుకొని కొత్త స్కేలు ఇవ్వాలని ఎన్నికల్లో ఉన్న ఐదు డిఏలు చెల్లించడంలో ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని,కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాన్ని నియంతృత్వ పోకడలను, అనుసరించటం తో జిడిపి 7.8 నుండి 6.4 పడిపోయిందని పేర్కొన్నారు.ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి నిరుద్యోగ రేటు 9.2 శాతంగా ఉన్నదన్నారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ అభ్యుదయ భావజాలంతో జాతీయ భావాలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.విద్యకు 60 శాతం గ్రాంటును కేంద్రమే ఇవ్వాలని,పాతికేళ్ల సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) అవసరమని చెప్పడం సరికాదన్నారు.దీనివల్ల 40 లక్షల




మందిఉపాధ్యాయులు ఉద్యోగాలను కోల్పోతారని,దీనిపై దేశంలోని కొన్ని రాష్ట్రాలు రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేశాయని చెప్పారు.పార్లమెంటులో దీనిపై సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయస్థాయిలో ఎస్ టి ఎఫ్ ఐ, టిఎస్ యుటిఎఫ్ పోరాటాలు చేస్తుందని,ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ తగ్గటానికి ప్రభుత్వ నిర్ణయాలే కారణమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అందరి బడిగా మార్చాలని,అది కొందరు బడి కాకూడదని, ప్రభుత్వ పాఠశాలల లో ఎన్రోల్మెంట్ తగ్గటానికి ఉపాధ్యాయులే కారణమని చెప్పటం సరి కాదన్నారు.పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే మంజూరు చేయాలని 2024 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని,కేంద్రం రాష్ట్రాలను అణచివేసే ధోరణి మానుకోవాలని విద్య కేంద్రం నుండి అధిక నిధులు మంజూరు చేయాలని ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలంగాణ ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు సమీక్షించి సమూలంగా మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించాలని అన్నారు. నల్లగొండ జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి, ఈ సమావేశంలో చిలుక రాజు రాములు,ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,జి.నాగమణి, పెరుమాళ్ళ వెంకటేశం,ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు,రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ, నర్రా శేఖర్ రెడ్డి,వద్ద్య రాజు, పిన్నం వీరాచారి, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు పాల్వాయి అంజిరెడ్డి, టాప్ రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, కుకు డాల గోవర్ధన్,కె రఫెల్,నలప రాజు వెంకన్న ,యాట మధుసూదన్ రెడ్డి,ఎం మురళయ్య, గేర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు గ్రామానికి సేవ చేస్తా

### మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు



**మునుగోడు,మేజర్ న్యూస్:** నా ఊపిరి ఉన్నంత వరకు గ్రామానికి సేవ చేస్తానని మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాశక్తి ఉన్నంత వరకు మునుగోడు గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాననీస్పష్టంచేశారు. నన్ను, నాకుటుంబాన్ని మూడుదఫాలుగా ప్రజా ప్రతినిధిగా గెలిపించిన మునుగోడు ప్రజలకు నేను రుణపడి ఉంటానన్నారు. ఆ ఋణం తీర్చుకుంటానని ఒకింత ఆవేదనకు లోనయన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ లలో భాగంగా బీసీ మహిళకు వచ్చినందున మేము మహిళా సర్పంచిగా గెలిచి గ్రామానికి సేవ చేసేంత ధైర్యం చేయలేకపోతున్నాం అన్నారు.నాకు ఏ పదవి లేకపోయినా నేను అనునిత్యం ప్రజల్లో ఉండి వారి సాధకబాధకాలను తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. గ్రామ ప్రజల సమస్యలు గ్రామ సమస్యలు మరియు రైతుల పక్షాన ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజల పక్షాన నిరంతరం ఒక సివిల్ మాజీ సర్పంచిగా ప్రజలకు అండగా ఉంటానన్నారు.సర్పంచ్ పదవి కాలం కన్నా ఎక్కువగా సమయం కేటాయించి ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పూలనగారి నాగేశ్వరి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పీపల్ పహాడ్ గ్రామ కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి అరుణ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ పార్టీ నాయకులు కలిసి పీపల్ పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పూలనగారి నాగేశ్వరి–అశ్విన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశానికి గ్రామ ఎన్నిక ఇంచార్జ్ మొగుదాల రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.ప్రజాపాలనలో ప్రవేశ పెడుతున్నా సంక్షేమ పథకాలు గడప గడపకి తీసుకెల్లాలని కోరారు. బలపరిచిన అభ్యర్థికి గెలుపుకై కృషి చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ తొర్పునూరి నర్సింహా,మాజీ ఎంపిటిసి దోసపాటి జంగయ్య, ఎర్ర పెంటయ్య, బద్దం అంజిరెడ్డి, నల్లెంకి వెంకటేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి తంగెళ్ల లలిత నామినేషన్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తోపుచర్ల గ్రామపంచాయతీలో క్లస్టర్,పరిధిలోని ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తంగేళ్ల లలిత ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరెడ్డి కి నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి సహకారం తోగ్రామపంచాయతీని మరింతగా అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలు ఉద్య మపార్టీ కి అండగా ఉండి తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పూసపాటి నరేష్, ఎస్ డి నుస్రత్, కోడి రెక్క కావ్య , సురేష్, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాలు ట్ల బాబయ్య, సీనియర్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, ఇస్కబావిగూడెం బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తంగిళ్ళ సీతా రాం రెడ్డి, సామ వెంకన్న, టిడిపి నాయకులు కట్టా అనంతరెడ్డి, వల్లపుదాసు చంద్రయ్య, వల్లపుదాసు సంధ్యా చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిత్వానికి నాలుగు నామినేషన్లు

**హాలియా, మేజర్ న్యూస్:** అనుముల మండలం పరిధిలోని చింతగూడెం గ్రామం పంచాయతీ సర్పంచుల నామినేషన్లు పాలెం గ్రామపంచాయతీ నుండి నాలుగు సర్పంచి రెండు వార్డు మెంబర్స్ వేయడం జరిగినది, చింతగూడెం గ్రామపంచాయతీ వద్ద ఎలాంటి గొడవలు కాకుండా పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేయడం జరిగినది.

## నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం మండలంలోని ఏడు క్లస్టర్లలో సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యింది. డిసెంబర్ 2వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీలు ఉండగా సర్పంచ్ కి 15 నామినేషన్లు, వార్డు సభ్యులకు 24 నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. సందర్భంగా నామినేషన్ల ప్రక్రియను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సీఐ రాములు , ఎంపీడీవో భాస్కర్ గౌడ్ ,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.

## రాజగోపాల్‌రెడ్డిని కలిసిన సంజయ్‌బాబు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మత్స్యకార పారిశ్రామిక సహకార సొసైటీల జిల్లా చీఫ్ ప్రమోటర్ గా చౌటుప్పల్ పుర పరిధి లక్కారం గ్రామానికి చెందిన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎలమోని శ్రీకాంత్, పాశం రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడి..గ్రామాల అభివృద్ధిని చేసుకోవాలి..

**కనగల్ మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న 33 గ్రామపంచాయతీ ఓటర్లు తమ ఓటుని సద్వినియోగం చేసుకొని మీ గ్రామాల అభివృద్ధికి పాటు పడితే నే మనుగడ సాధ్యం లేకుంటే గ్రామాలు అభివృద్ధికుంటుపడుతది. ముఖ్యంగా రాజకీయ నాయకుల కల్లబొల్లి మాటలు డబ్బులకు, మద్యానికి బానిసలు అయితే ఐదు సంవత్సరాలు బానిసలు కావాల్సి వస్తది, మరో మారు మనకు అవకాశం వచ్చింది గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మరొకసారి అవినీతిని అంతం అందించాల్సిన పరిస్థితి వచ్చింది, ఓటర్ మహాశయులారా మార్పు కోరుకోండి. విప్లవం వర్ధిల్లాలి, విప్లవం అనగా మౌలికమైన మార్పు మాత్రమే.. మార్పు జరగాలంటే ప్రతి ఒక్క ఓటరు చైతన్యవంతుడు కాక తప్పదు.. ఎవరి అవినీతిపరులు ఎవరు ఎక్కడి నుంచి వచ్చారు ఎవరు పార్టీలకు మోసం చేసి ఒక్కరొక్కడే అభివృద్ధి చెందుతున్నారు ప్రతి ఒక్కరికి తెలుసు.. ఓటర్లు చైతన్యవంతులు అయినాడు నువ్వు నేను పదవులు కోల్పోక తప్పదు..100 సంవత్సరాలు ఒకరిదే ఉండదు పదవి కాలం.. పదవులు శాశ్వతం కాదు పదవు లో కి యువత రావాలి యువతులు యువకులు చైతన్యవంతులు కావాలి అప్పుడు అభివృద్ధి చెందుతుంది గ్రామాలు.. ఇప్పటికైనా పోయేది ఏమి లేదు బానిస సంకెళు తప్ప పోరాడితే.. ఓటర్ మహాశయులారా. మర్చిపోయి పండితే అంతే సంగతు లు.. మండలంలో ఉన్న టిఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి, సిపిఎం ,సిపిఐ కి సంబం ధించిన ఓట్లు కాదు ఇది స్థానిక సంస్థలు ఇది వ్యక్తిగతం,ఎవ్వరికి తలవగా ల్సిన అవసరం ఉండదు ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలి అని ఇది ప్రజల అభిప్రాయం.. ప్రజాస్వామ్యంలో తుది తీర్పు ప్రజలదే గమనించండి

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

**సూర్యాపేట, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ల స్క్రూట్ ని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తదుపరి మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెన్ పహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని



కోరారు.కలెక్టర్ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ,రమేష్ దీన్ దయాల్, మాల్సుర్ నాయక్, ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**రామన్నపేట, మేజర్ న్యూస్** :యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సోమనబోయిన రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సోమనబోయిన రవిని వారు ఎంపిక చేయగా, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. వారితో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి బల్లెం నర్సింహ, సీనియర్ నాయకులు ముద్రబోయిన శ్రీశైలం, కన్నెబోయిన శ్రీను, కన్నెబోయిన శేఖర్, పోగుల వెంకటయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**రామన్నపేట, మేజర్ న్యూస్** :యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోభనాద్రిపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఏటెల్లి పరమేష్ కు నామినేషన్ పత్రాలను ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్, గ్రామశాఖ అధ్యక్షులు కడారి శ్రీను, నాయకులు కొండకింది శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, కొండకింది భూపాల్ రెడ్డి, పులిపలుపుల సాయికిరణ్, నల్లబోలు లింగయ్య, పబ్బతి జాంగిర్, బొడిగె కిరణ్ కుమార్, ముక్కామల పాపయ్య, ముక్కామల సతీష్, గోగు సైదులు, బోడిగే పెద్ద నరేష్, గంగావతి ఆంజనేయులు, ముక్కామల మహేష్, కడారి సతీష్, ముక్కామల రమేష్, బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్, ఏరుకట్ల నరసింహ, బుడిగా ఆంజనేయులు బొడిగె రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా ముఫ్తీ ఎహ్సానుద్దీన్ ఖాస్మి సాహిబ్



**నల్లగొండః, మేజర్ న్యూస్:** జమియత్ ఉలేమా తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక పూర్తయింది. సభ్యులందరి ఏకాభిప్రాయంతో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా ముఫ్తీ ఎహ్సానుద్దీన్ ఖాస్మి సాహిబ్ నల్కుండ ఎన్నికయ్యారు. మౌలానా ముఫ్తీ ఎహ్సానుద్దీన్ ఖాస్మి సాహిబ్, మాట్లాడుతూ ప్రముఖ పండితులందరూ ఉమిద్ పోర్టల్ కోసం కలిసి పనిచేయాలని అన్నారు. మసీదులు, మదర్సాలు, దర్గాలు, ఖంఖాలు, చల్లాహ్‌లు ,స్మశానవాటికల కమిటీ సభ్యులందరూ వీలైనంత త్వరగా ఉమిద్ పోర్టల్‌లో ఆస్తుల పత్రాలను అప్‌లోడ్ చేయాలి. వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం, పత్రాలను జమియత్ కార్యాలయంలో నమోదు చేయాలి, ఆస్తులను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎండి వలి సాబ్ ,సూర్యాపేట చెందిన జర్నలిస్ట్ షేక్ అహ్మద్ అలీ,నల్గొండ పట్టణానికి చెందిన షాకీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**రామన్నపేట, మేజర్ న్యూస్** :యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించారు. అక్కడి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల ఎంపీడిఓ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మొదటి రోజు ఆరు నామినేషన్లు దాఖలు.

**కోదాడ, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండో విడత ఆదివారం కోదాడ నియోజకవర్గం లో నామినేషన్ల మొదలైంది ఆదివారం. అందులో భాగంగా కోదాడ మండలంలో మొదటి రోజు సర్పంచ్ పదవి కోసం ఆరు నామినేషన్లు దాఖలు కాగా 8 మంది వార్డు సభ్యుల కోసం నామినేషన్లు దాఖలు చేశారు. కాకా రామలక్ష్మీపురం లో సర్పంచ్ పదవి కోసం నాలుగు నామినేషన్లు గుడిబండల ఒకటి అడ్డూరులో ఒకటి నామినేషన్లు దాఖలు అయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

## గ్రామపంచాయితీ రెండో దశ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**అనంతగిరి, మేజర్ న్యూస్:** రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ఆదివారం మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకు సంబంధించి మండల కేంద్రంతో పాటు,త్రిపురవరం,పాలవరం,వెంకట్రామపురం, గొండ్రియల,శాంతినగర్ గ్రామాలలో 6 కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు సర్పంచ్ 7, వార్డ్ సభ్యులు 12 అభ్యర్థులు నామినేషన్లు వేశారని ఎంపీడీవో హరి సింగ్ అన్నారు.డిసెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు.3న నామినేషన్ల పరిశీలన చేస్తామన్నారు.డిసెంబర్ 5వ తేదీన నామి నేషన్ల ఉపసంహరణ.అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు చెప్పారు.డిసెంబర్ 14వ తేదీన ఈ రెండో దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడి జరుగుతుందని తెలిపారు.

## అన్నారం గ్రామ సర్పంచ్‌గా ఆశీర్వదించండి..



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** అన్నారం గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి నన్ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంచాల ప్రవీణ్ రెడ్డి అన్నారం గ్రామ ప్రజలను కోరినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ . సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే ఎల్లవేళలా గ్రామములోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహ కారాలు అందిస్తానని అన్నారం. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం, తుంగతుర్తి నియోజక వర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామేల్ గెలుపొందడం మన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా అన్నారం గ్రామ ప్రజలు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో పార్టీలకు అతీతంగా నన్ను ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ముందు ఉంచుతానని అన్నారు.

## గుడిబండలో నామినేషన్లలో అపశృతి



**కోదాడ,మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఆదివారం నామినేషన్ల కార్యక్రమంలో చిన్న అపశృతి చోటుచేసుకుంది. నామినేషన్ల బందోబస్తులో భాగంగా గ్రామీణ పోలీసులు నామి నేషన్ల సెంటర్ వైపుకి వాహనాలు రాకుండా ఉండేందుకు రోడ్డుకు అడ్డంగా తాడును కట్టారు. అది గమనించని అటుగా బైక్ పై చిన్న బాబుతో వస్తున్న దంపతులు తాడు తగిలి కింద పడిపోయారు. ఎలాంటి ప్రమాదం జరిగినప్పటికీ బైక్ పై పడిపోయిన మహిళ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు వెంటనే స్పందించి ఆమెకి నచ్చజెప్పి రోడ్డుకు అడ్డంగా కట్టిన తాడు కనబడే విధంగా యాప కొమ్మలను తగిలించారు. దంపతులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలనికలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.

## మునుగోడులో నామినేషన్ పరిశీలన పూర్తి

**మునుగోడు, మేజర్ న్యూస్:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియ ఆదివారం పూర్తైందని ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి తెలిపారు.పరిశీలన అనంతరం మునుగోడు మండలం అన్ని గ్రామ పంచాయతీలలో 180 సర్పంచ్ అభ్యర్థులు, 669 వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయన్నారు.ఎన్నికల అధికారులునామినేషన్ల పరిశీలనను పారదర్శకంగానిర్వహించగా, అవసరమైన పత్రాలు సమర్పించని కొందరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయన్నారు. నామినేషన్ ఉపసంహరణకు బుధవారం వరకు గడువు ఉండగా, ఆ తరువాత తుది అభ్యర్థుల జాబితా విడుదల కానుందన్నారు.

# ఎన్నికల నామినేషన్లకు పటిష్ట బందోబస్తు



**మునగాల, మేజర్ న్యూస్ :** రెండో విడతలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆదివారం నుండి నామినేషన్లు వేస్తున్న మునగాల మండల పరిధి లోని రేపాల గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు. ఎన్నికలకు ఐదు అంచల పోలీసు భద్రత ఉండాలని సంబంధిత అధికారులు ఈ సందర్భంగా ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు అమలు చేయాలని అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే లోపలికి పంపించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపుల చేరకుండా నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గెలుపు ఓటములు సహజమని అందరూ ఒకే గ్రామం వారు కాబట్టి గొడవలు పెట్టుకోవద్దు అని అన్నారు. సత్ప్రవర్తన కోసం గతంలో నేరాలకు పాల్పడిన వారిని సమస్యలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేస్తున్నా మని అన్నారు, బైండవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే 2 లక్షల నుండి 5 లక్షల వరకు పూచ్చికత్తు నగదు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి,మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## 16 సర్పంచ్ స్థానాలకు 109 నామినేషన్ లు

### 132 వార్డులకు 278 నామినేషన్ లు దాఖలు

### స్ర్కూటినీలో ఒక వార్డు సభ్యుని నామినేషన్ తిరస్కరణ

**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** రెండవ స్థానిక సంస్థల ఎన్నికలు భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. తిరుమలగిరి మండలానికి చెందిన 16 గ్రామపంచాయతీలలో మొత్తం 132 వార్డులతో పాటు సర్పంచ్ స్థానాలకు భారీగా నామినేషన్లు నమోదయ్యాయి.మండల రిటర్నింగ్ అధికారి,ఎంపీడీవో లాజర్ వివరాల ప్రకారం సర్పంచ్ స్థానం కోసం 109, వార్డు సభ్యుల స్థానాలకు 278 నామినే షన్లు దాఖలయ్యాయి. పత్రాలు పరిశీలించిన అనంతరం ఒక వార్డు సభ్యుని నామినేషన్ మాత్రమే నియమావళి ప్రకారం తిరస్కరించబడిందని తెలిపారు. మిగిలిన నామినేషన్లు అన్నీ చెల్లుబాటయ్యాయని,అభ్యర్థులు ఎన్నికల నియమా లను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మరింత పటిష్టంగా నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.

## గుట్టలో ముమ్మరంగా వాహనాల తనిఖీ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పోలీసులు యాదగిరిగుట్టలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో యాదగిరిగుట్ట నుండి భువనగిరి కి వెళ్లే రోడ్డులో సన్నిధి హెూటల్ వద్ద సాయంత్రం పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేశారు. యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్లు బైకులు ఇతర వాహనాలను ఆపి అందులో ఏమున్నాయో తనిఖీ చేసి వాహనదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు కూడా అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని ఎన్నికలు మూసే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డబ్బుల పరంగా వాటి వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని వివరాలు లేని డబ్బులను పెద్ద మొత్తంలో ఉంటే వాటిని సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు. డబ్బులుకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేసి వారి డబ్బులు తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు)కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందని ద్రాక్షాల మారిందన్నారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల జీవితాలలో వెలుగులు నింపడం లేదన్నారు.డిసెంబర్ 3న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాసరావు, బసవోజు శ్రీనివాసచారి, రాంప్రసాద్, రావుల రాజు, అంజయ్య, మీరా, తదితరులు, పాల్గొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2010కి పూర్వం నియామకమైన సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాయింపు ఇవ్వాలని తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా విజ్ఞప్తి చేశారు. టి పి యు ఎస్ రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఆదివారము భువనగిరి లోక్సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి హైదరాబాదులోని ఆయన నివాసములు కలిసి పార్లమెంటులో చట్ట సవరణ ద్వారా సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇచ్చి వారి ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఈ సంద ర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశంలో జీరో అవర్లో ఈ విష యాన్ని ప్రస్తావిస్తానని కేంద్రమంత్రులతో చర్చించిమినహాయింపుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పి రామ కృష్ణారెడ్డి యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు జి సైదారావు రాజపేట మండల అధ్యక్షులు డి జానయ్య తుర్కపల్లి మండల అధ్యక్షులు బి మంజుల పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కీతవారిగూడెం బృందావన ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బిక్షం , సూర్యాపేట జిల్లా ప్రధాన కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సర్పంచిగా వార్డ్ మెంబర్లకు అభ్యర్థులు పోటీలో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు మేకపోతుల వీరప్రసాద్. జనిగల శ్రీనివాస్ గౌడ్, చిత్తలూరు సామయ్య, కాంపాటి రాజు, నర్సింగ్ నాగ సైదులు, కుక్కడప్పు లక్ష్మయ్య, పోలిశెట్టి అంజయ్య, చంద్రశేఖర్ రెడ్డి,, నరేందర్ రెడ్డి, మలోతు నర్సింహా, గుండు బాలకృష్ణ,గంగాధర్, వినయ్ కుమార్,రావుల ఆంజనేయులు, జనీకం రాంరెడ్డి ,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షునిగా కొంగరి కృపానంద్



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన కొం గరి కృపానంద్ మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి దేవ స్థానంలో నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు గంజి బిక్షం, పద్మశాలి సం ఘం అధ్యక్షులు మిర్యాల మధుకర్, పద్మశాలి సం ఘం కార్యదర్శి మిర్యాల వెంకటేశం,అలాగే గౌరవ సలహా దారులు మిర్యాల శ్రీను, మిర్యాల వెంకన్న, చేరిపెల్లి యాదగిరి, చిలు వేరు సత్తయ్య, అలాగే కమిటీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి పరమేశం, కార్యదర్శి పగిడిమర్రి ప్రభాకర్, సహాయ కార్యదర్శి మిర్యాల కృష్ణ మూర్తి, ప్రచార కార్యదర్శి రావిరాల కుమార స్వామి, సభ్యులుగా తిరందాసు శ్రీహరి,గంజి పాండరి, గుంటి పెంటయ్య, సింగం గిరి,మిర్యాల రమాశంకర్, సింగం రాములు, వనం శ్రీను,పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కల్లూరి సునీత నామినేషన్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తోపుచర్ల గ్రామపంచాయతీలో క్లస్టర్ పరిధిలోని ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కల్లూరి సునీత ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరెడ్డి కి నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సహకారంతో గ్రామపం చాయతీని అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలు అధికార పార్టీకి అండగా ఉండి తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పూసపాటి నరేష్, ఎస్ డి నుస్రత్, కోడి రెక్క కావ్య , సురేష్,ఇస్కబావి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచికంటి నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కల్లూరి వెంకట్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, మంచి కంటి జగన్ రెడ్డి, పుట్ట రాజయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితంలో మంచి లక్ష్యం కలిగి ఉండాలి

**చిట్యాల, మేజర్ న్యూస్:** కష్టపడిచదివి జీవితంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి విద్యార్థులు సన్మార్గంలో పయనించాలని నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నాతి లక్ష్మీనరసింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శుభం గార్డెన్ లో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లైఫ్ లో మంచి లక్ష్యం కలిగి ఉండాలని అందు కనుగుణంగా షెడ్యూలు తయారుచేసుకొని ప్రిపేర్ కావాలని, దీనికి ఉదాహరణగా తాను ఐపీఎస్‌కు ప్రిపేర్ అయ్యే రోజులలో షెడ్యూల్‌కుఅనుగుణంగా నడుచుకునేవాడినని తెలిపారు . విద్యార్థులు మిమ్మల్ని మీరే ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ లక్ష్యం వైపు ముందుకెళ్లాలని అన్నారు. చదువుతోపాటు క్రీడలు, వినోదం వంటి కార్యక్రమాల్లో కూడా చురుగ్గా ఉండి హెల్త్ ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్లో రీల్స్ను అతిగా చూడడంవల్ల మెదడుపై తీవ్ర ప్రభావం ఏర్పడి జ్ఞాపకశక్తి కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని , డ్రగ్స్ కు



ఒకసారి అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తు చేశారు .ఈ సందర్భంగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎకనామికల్ ఫోరం రిటైర్డ్ హెచ్ఓడి అక్కినపల్లి మీనయ్య, ఐఆర్ఎస్ ఏనుముల వెంకటేష్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు ,నార్కట్ పల్లి సీఐ కే నాగరాజు ,చిట్యాల ఎస్ఐ మామిడి రవి, ఫౌండేషన్ చైర్మన్ నాతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ చావా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లెకివైద్యం కార్యక్రమంలో భాగంగా 127 వ ఉచిత మెగా వైద్య శిబిరం పట్టణంలోని పహాడీ నగర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు .ఈ వైద్య శిబిరం నందు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా బీపీ షుగర్ , న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించారు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత జనరల్ పిజిషియన్ డాక్టర్ చావా రాజ్ కుమార్ ఎముకలు మరియు కీళ్ళ వ్యాధులు నిపుణులు డాక్టర్ రోనక్ దినేష్ సోనీ దంత వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేష హాస్పిటల్ ఇంచార్జ్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ డాక్టర్ చావా రాజ్ కుమార్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు అదేవిధంగా డాక్టర్ రోనక్ మాట్లాడుతూ ఎముకల దృఢత్వం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ వైద్య శిబిరంలో 150 మదికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు.

## ఆలయంలో విశేష పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది.ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి..శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల,సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండ క్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్,బస్ స్టాండ్ లో భక్తుల సందడి నెలకొంది.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** అయ్యప్ప పడిపూజను నల్లగొండ పట్టణ కేంద్రంలోని శివరాం నగర్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పూజ శబరిమల అయ్యప్ప స్వామి నుంచి తెచ్చిన గురు స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామిని కలియుగ వరదుడిగా భావించి భక్తిశ్రద్ధలతో ఈ పూజలో భాగంగా భక్తులు18 మెట్ల పూజను అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనను నిర్వహించారు.ఈ18 మెట్లు మనిషిలో ఉన్న18 పాపాలను సూచిస్తాయని.ఈ మెట్లు ఎక్కడం ద్వారా, భక్తులుతమ పాపాలను తొలగించుకుంటారని గురుస్వామి విశ్వనాథన్ చెప్పారు .అయ్యప్ప మహా పడిపూజలో భాగంగా,భక్తులు అయ్యప్ప స్వామికి వివిధ రకాల పూజలతో, అభిషేకాలు చేసారు.ఈ పూజలో భక్తులు అయ్యప్ప స్వామికి నెయ్యి, పాలు,పండ్లు, పూలమాలలు సమర్పించారు.భక్తులు ఇరు దీపం వెలిగించారు. ఈ దీపం,అయ్యప్ప స్వామి వెలుగును సూచిస్తుందని గురు స్వాములు వివరించారు. ఈ దీపాన్ని వెలిగించడం ద్వారా, భక్తులు తమ జీవితాల్లో వెలుగును పొందుతారని గురుస్వాములు ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో శివరాం నగర్ అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు రాసాల యోగేష్ స్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పిల్లల కలలకు వెలుగు



**నల్గొండ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అవకాశాలకు దూరంగా ఉన్న పిల్లల భవిష్యత్తును కొత్త దిశగా మలిచే ప్రయత్నానికి బేయర్ సంస్థ శ్రీకారం చుట్టింది. 'నాటివో – మేక్ దెమ్ షైన్' పేరుతో ప్రారంభించిన సామాజిక కారక్రమం ద్వారా పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ముందుకెళ్తోంది.చదువు అన్నది కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దుకున్నట్లు సంస్థ తెలిపింది. ప్రతి పిల్లవాడు తన జన్మస్థానం, కుటుంబ పరిస్థితులతో సంబంధం లేకుండా ఎదగగలడన్న నమ్మకమే దీనికి పునాదిగా ఉందని పేర్కొంది.ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన పెంపొందించే విధంగా అనుభవాత్మక అభ్యాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. పిల్లలు ఆలోచించే విధానాన్ని విస్తరించేందుకు సంభాషణాత్మక బోధన పద్ధతులను అమలు చేస్తున్నారు.భావోద్వేగ సమతుల్యత కోసం యోగా, అనుసంధాన అభ్యాసాలను కార్యక్రమంలో భాగం చేశారు. గ్రామీణాభివృద్ధి రంగంలో అనుభవం ఉన్న ఇంటిగ్రేటర్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంగా ఈ కార్యక్రమం అమలవుతోంది.మొదటి దశలో వందమంది పిల్లలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నారు. వారి వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెరిగేలా ప్రత్యేక కారయ్రక్రమాలు రూపొందించారు.విద్యతో పాటు జీవన విలువలే సమాజ మార్పుకు ముఖ్యమని బేయర్ అభిప్రాయపడింది. ప్రతిభ కనబరిచిన పిల్లలను సత్కరించి ప్రోత్సహించి ఇతరులకు ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా అంజయ్య



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఆదివారం మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడుపుగంటి సుబ్బారావు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్గా నాగన్న గౌడ్, పిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముక్ మాజీ ఎంఎపీ గూడెం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డిలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చీకూరి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. అంతక ముందు గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేసిన వెలిశెట్టి బ్రహ్మం గత కొన్ని రోజులుగా పార్టీకి వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నందున ఆయనను తొలగించినట్లు వారు తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో షేక్ దస్తగిరి, చీ కూరి సోమయ్య,యంగల్ రెడ్డి రామ చంద్రా రెడ్డి, బెల్లంకొండ గురవయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, షేక్ బందెల్లీ, మాసం పల్లి సైదులు,చికూరి మల్లికార్జున్, ఆంజనేయులు,రామయ్య పాల్గొన్నారు.

## కుమ్మరి వాళ్లకు అన్ని రంగాలలో స్థానం కల్పించాలి



**తుర్కపల్లి మేజర్ న్యూస్:** కుమ్మరి వాళ్లకు అన్ని రంగాలలో స్థానం కల్పించాలని, గోపాల్ పురం కుమ్మరి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు తరిగొప్పల ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్,తుర్కపల్లి కమిటీ మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలో ను గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఇంద్రపాల ఎల్లయ్య,గౌరవ సలహదారు ఇంద్రపాల నర్సయ్య, లక్ష్మయ్య,ఉపాధ్యక్షుడు ఇంద్రపాల సత్తయ్య,సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రపాల ఆంజనేయులు,కోశాధికారిగా ఇంద్రపాల అశోక్,సహాయ కార్యదర్శి ఇంద్రపాలరాజు, కార్యవర్గ సభ్యులు,ఇంద్రపాల ఉపేందర్,తరిగొప్పుల మురళి,ఇంద్రపాల మురళి ,బాల్ నర్సింహా,లింగస్వామి,బాను,శ్రీను,భిక్షపతి,వెంకటేష్ లను ఎన్నుకున్నారు.

## ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు



**హాలియా, మేజర్ న్యూస్.:** గ్రామ పంచాయతి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున, హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. నామినేషన్ దాఖలు, ప్రచార కార్యక్రమాలు, ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే ముందు తప్పనిసరిగా మండల తహసీల్దార్ అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన పక్షంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పంచాయతీరాజ్ చట్టం–2018 నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయన్నారు. అందువల్ల, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, గ్రామస్తులు ముందస్తుగా పర్మిషన్ తీసుకుని మాత్రమే ప్రచారాలు, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించాలన్నారు.

# నూతన అన్న ప్రసాద భవనం ప్రారంభం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సన్నిధిలో కొండ కింద విశాలమైన నూతన అన్న ప్రసాద భవనాన్ని ఆదివారం వెంకట్రావు, భవన దాత అనంత కోటి రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాటా ్లడుతూ నూతన భవనం అందుబాటులోకి రావడంతో ప్రతినిత్యం సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని నిరాటంకంగా పంపిణీ చేయనున్నామని అన్నారు. ఈ భవనాన్ని అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మించామని అన్నారు. ఈ భవనం అందుబాటులోకి రావడంతో యాదగిరిగుట్టకు వచ్చే భక్తులందరికీ స్వామి వారి అన్నప్రసాదాన్ని అందించే వెసులుబాటు కలుగుతుందని అన్నారు. ఇందుకు సహకరించిన డోనర్ అనంతరాజు కోటి అభినందిస్తున్నామని ఈవో అన్నారు. ఇలాంటి దాతలు మరింత మంది ముందుకు వచ్చి దేవస్థాన అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి అన్నారు. ఈ సందర్భంగా నూతన భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద భవనాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున స్వామివారి అన్న ప్రసాదాన్ని



పంపిణీ చేశారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది, వివిధ విభాగాల వారు జర్నలిస్టులు అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం దాతను ఆలయ అధికారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమీనాబాద్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఖరారు



**అనంతగిరి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇంచార్జ్ మండల గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు,మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థిగా చిలకమూడి సంధ్యారాణి శ్రీనివాసరావును పేరును ఖరారు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సంధ్యారాణి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్టానానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఓటు వేసి సర్పంచిగా అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి



**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ అన్నారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధిష్టానం ఎవరి పేరు ప్రకటించిన వారిని గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, పల్లె గోవర్ధన్ రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, అంతటి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

## అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యఅన్నప్రసాద వితరణలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్-మంజుల దంపతుల కుటుంబసభ్యులు కలిసి అన్నదాన ప్రభువుగా దీక్షాపరులకు పంపిణి చేశారు.కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి,ఆలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, ఉపాఅధ్యక్షులు తూర్పటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, మునుకుంట్ల సత్యనారాయణ, దొనకొండ కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సహజ



వలిగొండ, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బలపరిచిన మండల పరిధి లోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు సహజ నేడు పులిగిల్ల గ్రామం లోని నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడ ుతూదాసిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## రేణుక ఎలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుల నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## విద్వేషపూరిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చింతపల్లి ఎస్సై. ముత్యాల .రామ్మూర్తి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశానుసారం ఎన్నికల కోడ్ అమలులో భాగంగా విద్వేషపూరిత పోస్టులను చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆదేశించారు. ఎన్నికలు నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకొని గ్రామపంచాయతీలు అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలన్నారు.

## బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగావెంకటేష్ గౌడ్



**చౌటుప్పల్,మేజర్ న్యూస్:** మండల పరిధి గుండ్లబావి(రెడ్డిబావి) గ్రామ బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమాఎ ేశంలో గ్రామ నాయకులు అందరి సమక్షంలో గుండ్ల బావి గ్రామ పంచాయతీ భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నందగిరి వెంకటేష్ గౌడ్ ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థి కోసం అంద రూ ఐకమత్యంగా కృషి చేయాలని తెలిపారు. గ్రామ అండర్ పాస్ బ్రిడ్జికు నంద గిరి వెంకటేష్ ప్రోద్బలంతో అమలు అయిందని గుర్తు చేశారు. అన్ని వార్డులలో పోటీ గ్రావ ు పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. సమావే శంలో జిల్లా ఉపాధ్య క్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిను కని మల్లేశం యా దవ్, మాజీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, మండల ఉపాధ్య క్షుడు నాటి మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ బాతరాజు సాయిలు, గ్రామ నాయకులు నూకల సాయికుమార్ నాతి సురేష్,నందగిరి శ్రవణ్, నందగిరి రమేష్,గోవర్ధన్ రెడ్డి, ఆవుల లింగస్వామి పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం సాగించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యా ఉద్యోగం రాజకీయ రంగంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బీసీల ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉవ్వెత్తున సాగుతున్నటువంటి పోరాటంలో రాబోవు శీతాకాల సమావేశంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొని పార్లమెంట్ నీ స్థంబింబచేయడానికి ప్రతి ఊరు నుండి బీసీ బిడ్డలు రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా చేందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం వెంకటేశం గౌడ్ బీసీ రాజకీయ యుద్ధభేరి మహా సభలో పిలుపునిచ్చార్లు రాష్ట్రం నుంచి ఎన్నికైనటువంటి ఎంపీలందరూ కూడా పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్స్ గురించి నిన్దించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఊరిలో బీసీ బిడ్డ వార్డ్ మెంబెర్స్ సర్పంచ్లను, ఎంపీటీసీ లను జడ్పిటిసిలను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజయింగ్ సెక్రటరీ గోపినాధన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి



**మునుగోడు, మేజర్ న్యూస్:** మునుగోడు మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 237,వార్డు సభ్యుల స్థానాలకు 707 నామినేషన్లు దాఖలు అయినాయని ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .అత్యధికంగాచొల్లేడు గ్రామంలో సర్పంచ్ స్థానాలకు 27 నామినేషన్లు రికార్డు స్థాయిలోదాఖల కాగా, అత్యల్పంగా జక్క లివారిగూడెం గ్రామంలో 3 నామినేషన్ లు వేశారన్నారు. ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ప్రతి అభ్యర్థి, కార్యకర్త తప్పనిసరిగా పాటించాలని సూచించారు.